GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0815
4	Work Number	R 2627
5	Page No (From... To)	1 to 24
6	Name of the Work	SASYANANDAMU
7	Subject	LITERATURE

సస్యానందము.

Sasyānandamu

Restored from the Library Ms. D. No. 2385
in the year 1966-67.

Copied by
T. Sreedhara Murty.

కం. శ్రీనగమందిరు గౌరీ
మానసవనజాతలోలు మధుపేంద్రుని ని
త్యానందమూర్తి శంకరు
నానతవాగీశు మల్లికార్జునిఁ గొలుతున్ 1

గీ. వానచేత సస్యవర్గంబు వర్ధిల్లు
సస్యవృద్ధి సకలజనసమృద్ధి-
కారణంబు దాన కావున ధరలోన
వానవలంతు నెల్లవారలకును. 2

కం. పదముల వాక్యస్ఫురణము
పదలాలిత్యంబుఁ జూచి ప్రాజ్ఞులు మెచ్చన్
ముదమున సస్నానందము
వదలక రచియింతు నెల్లవారలు మెచ్చన్. 3

సీ. వసుసంఖ్యఁ జెంచిన వరశకాబ్దంబులు
తెలుఁగొప్ప నవి తొమ్మిదింటపాలు
పుచ్చిన శేషంబు పొలుచు నావర్తంబు
భూరి సంవర్తంబు పుష్కరంబు
కమనీయద్రోణంబు కాలమేఘంబును
నీలారు వారుణా నీరదంబు
నను నామములు గల్గు నక్షత్రంబులగువాని
గర్భధారణమును గర్భపాత

గీ. కాలములు మఱి పరిపక్వకాలఫలము
తెలిపి వర్షంబు చెప్పక తెంపుచేసి
నొరకొలఁదుల దెల్పెడువారు రాజ-
సభల నపహాస్యపరు లౌట సందియంబె. 4

వ. ఇది మేఘ నిర్ణయము. ఇంక ధాతుప్రకారం బెట్టిదనిన 5

కం. ఘనతర శీతోష్ణంబుల
వినుత తుషారాభ్రనీల విద్యుద్వర్ష
స్తనిత పరివేష నిర్ఝర
ధనువున ధరలోనఁ బఱఁగు ధాతువు లనఁగన్. 6.

కం. ఎసఁగఁగ గాలియు వానయుఁ
బ్రసరించిన మెఱుగులు నురుము పటుతర విద్యు
త్ప్రసరము పరివేషంబును
వసుమతిలో ముఖ్యధాతువర్గం బండ్రన్. 7

సీ. గర్భము తువ్వు లందుఁ గమనీయ ధాతువ-
ర్గంబులోన జెప్ప గలిగె నేని
చాలు వెలాచు మేఘజాలంబు నభమునఁ
జారంతుశ్శం ప్రకాశ! శ్రీగిరీశ! 8

వ. ఇవి ధాతుప్రకారంబు. ఇంక గర్భప్రకారం బెట్టిదనిన. 9

గీ. ఎసఁగ తిష్ఠ లోచి రసములు గైకొను
కాల మవని గర్భకాల మండ్రు
నవని మగుడ విడుచు నవ్వేళ ధరణిఁ బ్ర-
సూతి కాల మండ్రు సూరిజనులు. 10

కం. దివి మేఘంబులు గర్భం
బవిరళముగ నెప్పుడుఁ దాల్చు నదియాదిగ ను
ద్భవమొందు నూట మువ్వది
దివసంబుల నింద్రధనువు దృగ్గోచరమై. 11

గీ. అంబుదంబు గర్భమైన దినంబది
యాదినాఁగ దేవతాగ్రగణ్య!

యనఁగ నూట తొంబదేనవ దినమున
వాన కురియు సస్యవర్గ ములర 12

వ. ఇది గర్భప్రకారంబు. ఇంక వృశ్చికరాశి గర్భం బెట్లనిన. 13.

సీ. గ్రహరాజు వృశ్చికరాశి కేతెంచు చోఁ
గమలారి గురుఁగూడి కార్తినుండ
సురమంత్రి భానుపైఁ జూడుబల నిల్పిన
వృషభస్థుఁడై రాజు విమలభారి
పరివేషయుతుఁడైనఁ జాపేతరులు సూర్వ్
నిరుగెలంకుల నుండ నెసఁగు సింహ
కుంభ చాపంబులఁ గువలయ మిత్రుండు
సురమంత్రియును సౌమసుతుఁడు నిల్వఁ
గన్య శీతుఁడు చెందగాదేని శని ?
క్రూరు లద్ది దశమరాశి నాశ్రయింపఁ ?
భాను చంద్రుఁ డుండఁ జాలుపైన నాయేడు
కోరినట్లు వాన కురియు నవని. 14

కం. హరిదశ్వుఁడు వృశ్చికమున
కరిగెడు నెడ రెంట మూట నట నాల్గింటన్
దిరమై కవి గురు బుధ సోమ-
కరు లుండిన ధాత్రి నెల్లి కడలుం బండున్. 15

గీ. కమలహితుఁడు వృశ్చికము చొచ్చుచో నష్ట-
మిన్నఁ బడిన శుభులు నున్నచోట
నేచి క్రూరు లధికుఁ జూచినయట్లైన
నిలిచెరేని వాన గలుగదండ్రు. 16.

గీ. ఒకట తేనింటను జూడఁగా నుర్విమీఁదఁ
కలుగకుండిన వానలు గలుగు నంత్రు
పదియు నాలుగు దివసముల్ వసుధమీఁద 17

గీ. అట్టి యనురాధ మూలల కరుగు నప్పుడు
వాన తానెంత రానియు వసుధమీఁదఁ
కలుగకుండిన వానలు గలుగు నంత్రు
వాన పదునాల్గు దినములు వసుధమీఁద 18

కం. వాణిజమిత్రుఁడు జ్యేష్ఠకుఁ
జేరెడు నెడఁ బాని మంచు చెప్పెడి దెసలన్
దారం బగుటంతయు విచ్చిన
వారదములు మగుడ వచ్చి వర్షము గురియున్ 19

కం. మూలఁ బదుమూడు దినములు
కాలత్రయంబుఁ దరుగు మొగులు గాడ్పులు మంచున్
చాలా గలిగిన ముందటి
కాలం బత్యుత్తమంబు కరివరమిత్రా! 20

వ. ఇది వృశ్చికరాశి గర్భంబు. ఇంకఁ బూర్వాషాఢ బుట్టువెట్టెదన. 21

కం. దినపతి పూర్వాషాఢకుఁ
జనుదెంచిన వేళ నెఱిఁగి శాస్త్రవిధిజ్ఞుల్
అనిశము దశధాతువులన్
గనుఁగొని వారంబుఁ గని యదియు గర్భము లండ్రున్. 22

కం. ముదమునఁ బూర్వాషాఢం
బదునాలుగు దివసములను బ్రభవించిన జూ

లాదవిన నార్ద్రాదిగఁ
బదునాలుగు ఋక్షములను బహువృష్టించున్ 23

గీ. అందు గడింపులందు నటుఁ దాఁచు ధాతువు
నవల నార్ద్రపూను నాదిగాఁగఁ
బాదతి కురియును వాన పోదవిన పదునాల
గేసి గడింపులందు భాసురముగ 24

వ. ఇది పూర్వాషాఢ గర్భంబు. ఇంక మార్గశిరమాస గర్భం
బెట్టిదనిన. 25

గీ. చెలువ మిగుల మార్గశిరమునఁ బ్రతిపద
నుండి దాని రాక నుండి మొగులు
పస్నె నేని జ్యేష్ఠబహుళ పక్షంబున
వాన గురియు సిద్ధవటపురీశ! 26

గీ. అందు స్వాతి నార్ద్ర నాశ్లేష నమవస
దవన సిద్ధముఖ్య ధాతుచయము
నెఱింగఁ దాఁచెనేని గరికంఠ! మఖ లోన
వాన గురియు సస్యవర్గములర. 27

వ. ఇది మార్గశిరమాస గర్భంబు. ఇంకఁ బుష్యమాస గర్భం-
బెట్టిదనిన. 28

ఉ. పెల్లుగఁ బుష్యమాసమున ప్రొద్దున రాత్రి మంచు గప్పినం
దెల్లమి దాని పుష్యమును దీర్ఘము దైవను ముఖ్యధాతులన్
వెల్లిగానంగఁ దాఁచు నది విస్ఫురణంబున సంబికావరా
వల్లభ! వృష్టి చేయు ననివారణఁ గర్కటమాస వేళలన్. 29

చం. పొలుపుగఁ బుష్యమాసమునఁ బున్నమరాత్రి తుషారవృష్టియు
ట్టలముగ నాలు వేళములఁ గన్గొని మహాష్టమిఁ దాఁప్పఁదాఁగినం

గలుగు విశాలవృష్టి వెంసఁగంగను కర్కటమాసమాదిగాఁ
తెలుపగు నాల్గుమాసముల సిద్ధము శ్రీగిరినాథ! మేదినిన్ 30.

గీ. పరఁగు పుష్య శుద్ధ పౌర్ణమింటాదిగా
వరుసతోడ నాల్గు వాసరముల
విపుల ధాతుచయము విపులంబు లగునేని
కార్తులోన వఱపు గానరాదు. 31

సీ. దైవజ్ఞుఁ డాత్మ మీఁదట వెంటి వర్షంబు
కాలందుల దెలియుంగఁ జాలనేని
పుష్యమాసంబునఁ బున్నమ మునిమాపు
దారకాని పడమెడు దూఁడి పుచ్చి
మలకలోపలఁ బెట్టి మఱునేఁ డింటుమను తేక
పొడుగునిడి? తేఁక పడఁగ దూఁడి
పిడువంగ ధారటైం నడచిన వరాంమేటి
వానకాలము లోన వఱపు తేదు

గీ. త్రెండు తేక కొన్ని బిందువు లగునేని
మధ్య వృష్టి దూఁడి మంచునిటఁ
దాగదేని వాన దాగదు మేదినిఁ
జిన్మంతు ప్రకాశ! శ్రీగిరీశ! 32

గీ. మదన మదన పుష్యమాసంబులోపల
మూల దాఁకఁగ తూర్పు గాలి దాని
దర్శ దుదంతు గాఁగ దట్టమై వీచిన-
కార్తులోన వఱపు గానరాదు. 33.

వ. ఇది పుష్యమాస గర్భంబు. ఇంక మాఘమాస
గర్భం బెట్టి దనిన. 34

కం. తారంబై మాఘము లో
బారసి పాడ్యములందుండుఁ బక్షాంతములన్
జారుత రాష్ట్రములను పొమ
మారుతములు గల్గు జ్యేష్ఠమాసము దెల్పున్. 35

సీ. పామరాచి మాఘమాసమున నాశ్లేషంబు
గరమాంతు జల విశాఖలఁగాంగి
శతతార మొదలు రేవతింతం త్వమగు తార
కంబుల నిలుపఁగా గాలిరేని
వెంపార మరి మంచు వెద్దింతు నాదవిన
నటు భాద్రపదమాస మభ్రనికర
నోరంత ప్రొద్దును నుడుగని వానలు
దనరారు ననిరిల దైవవిధులు

గీ. భూరి సత్త్వంబు ధారాళి (ద?) ర్శిత
భువన సస్య సకల బుధ సమస్య
నిగమ నగద్య సేంద్ర! నిర్మల గుణసాంద్ర!
చిన్మంతు ప్రకాశ! శ్రీగిరీశ! 36.

కం. అరయు మాఘము పున్నమ
కారిన మఖలోన మేఘ కోటుల దట్టై
భూరితర వృష్టి దాఁచిన
ధారుణికిం గఱవు లేదు తరుణేందుధరా! 37

గీ. తనరు మాఘమాసమున శుద్ధ సప్తమి
పరిధిలోన శీతభానుఁ డుండ
శ్రవణమునఁ గృష్ణ సప్తమిలోపల
వాన కురియు సిద్ధవట పురీశా! 38

వ. ఇది మాఘమాస గర్భంబు. ఇంక ఫాల్గునమాస గర్భం
బెట్లనిన. 39.

కం. ముదమున మఘాలంతయుఁ గార్తెంతయు
వదలక యామ్యాంతమైన వరతారలతోఁ
బొదలుచు దశధాతువులను
గదిసినయది ఫాల్గుణంబు గర్భము దాల్చెన్. 40

మత్తకోకిల. సోముఁ డాదట ఫాల్గునంబున శుక్లపక్షము లోపలన్
ధామమండల సదృశుఁ డగుచు నుదారకాంతియుతుండనై
కోమలిన్ లలితాంగి రోహిణిఁ గూడియుండిన నానెలన్
భూమికిన్ భయమెల్ల దప్పక భూరివృష్టికరంబగున్. 41

కం. పొలసిన పక్షద్వయమున
నలవడఁగా స్వాతితోడ నలమఖతోడన్
గలయుచుఁగ ధాతుప్రకరము
గలిగిన నట ఫాల్గునంబు గర్భము దాల్చెన్. 42

కం. కలుగును జినుకును గాలియు
నెలకొని యాఫాల్గునంబు నెలలోఁ గలుగన్
గలుగును గాలియు వానయు
జలజాప్తుఁడు చిత్తఁ గూడి చనుచున్నంతన్. 43.

. గద్యము ..

ఇది శ్రీ ... సకలజనస్తుత్య దానంతామాత్యప్రణీ-
తంబైన సస్యానందంబునందుఁ బ్రథమాధికారము

వ. ఇది ఫాల్గునమాస గర్భం బింకఁ జైత్రమాస గర్భం
బెట్లనిన

ఉ. శ్రీనగధామ! చైత్రమునఁ జెల్వగు బారసి చౌదశంబులన్
మానుగ సంధ్యలన్ గగనమండలమందు ఘనవృద్ధి పొంచినన్
వానలు కారులోఁ గురియు వారక యున్నిశలందుఁ దోఁచినన్
వానలు లేకయుండె రిపువర్గ భయంబగు నొండె మేదినిన్ 2

క. బలసిన పక్షద్వయమునఁ
బాలు పలరఁగఁ బుబ్బ తోడఁ బూర్వాభాద్రం
గలయుచుఁగ ధాతుప్రకరము
గలిగిన నట ఫాల్గునంబు గర్భము దాల్చెన్. 3.

తోటకము. పొలుపారఁగఁ జైత్రము పుష్యమునన్
జలమొందఁగ నావారములన్
గలయున్ భువి వానలు గల్గిన యా
వలకాలున వానలు స్వల్పమగున్ 4

వ. ఇది చైత్రమాస గర్భంబు. ఇంక వైశాఖమాస
గర్భం బెట్లనిన. 5

కం. తొలి మేఘము వైశాఖము
నెలఁ బడమటఁ జూడ మింటనంత నెలంతయుం....
జలజోద్భవ రవ మెంతయు
నెలకొని వినుపించు నంత నేలంతయుఁ బండున్. 6.

గీ. వరద! శ్రీగిరీశ! వైశాఖపున్నమ
తూర్పు వలనఁ బుట్టి తోరమైన
వారిదములు పన్ని వర్షించు నాంతేటి
కాలమున వలపు గానరాదు. 7

మ. లలి వైశాఖము కృష్ణపక్షము మొదల్ నల్వాటులన్ భూమిమం
డలిపై శ్రావణమాసమాదిగ నెలల్ నాల్గింటికిం జాలుగా

నలరెం దద్దివసంబు లం దనిలమధ్యన్మేఘముం గల్గ నా
నెలలం దగ్గని చెప్పిరార్యులు భవానీ సన్మనోనాయకా! 8

మాలిని. పన్నగనామధుమాసము చీకటి పంచమి తార్పున నుత్తరమున్
బన్నిన మేఘము కాఱు దినంబుల భాసురవృష్టికరం బగుచునే
మిన్నఁ బశ్చిమదక్షిణాదికులనే మేఘము కల్గ మెఱుంగులతోఁ
నెన్నఁగఁ బర్వెన నల్పఫలంబని చెప్పిరి శ్రీగిరిధామ! శివా! 9

గీ. పదరు తొలుత వాన వైశాఖమాసంబు
నందు జలవిశాఖలందు నుండి
తనకు భరణి వాయు తారల నొందెని
తడియించు నేల నెల్లఁ దనరింపఁగఁడు. 10

కం. ఇన చంద్రులు రోహిణితోఁ
జ్ఞానరిన వైశాఖమాసమునఁ గూడినయా
దినముల వానలు దాఁగిన
జనపదములు సస్యవర్గ సంపద నొందునే. 11

మత్తకోకిల. మానితంబగుచున్న యా మధుమాసవేళలఁ గృత్తికం
బూని శెండగు నంశధాముఁడు పొల్పునంద్యుఁడు చంద్రుఁడున్
మహాను నాగురుఁడుండఁగా. . . . . . .
వానలం జెలువారు మేదిని వారిజారికళాధరా! 12

కం. వెలయుఁగ వృషభస్థం దగు
జలజాప్తుని రెండు దెసల శని కుజు లుండనే
బాలపురఁ గుజ శౌమ్యులతోఁ-
బలనాకర్షుఁడు కూడియున్న బహువృష్టి యగునే 13.

కం. దిననాథుఁడు వృషభంబునఁ
జనుచుండిన గురుని తోడఁ జనుచుండిన తో-

చన శరభవనజులు ని~~లా~~
చినఁ బంటలు మధ్యమనుట సిద్ధము ధరణినే 14

చం. చెలువగుచున్న యుత్తి వృగశీర్షక మాదిగ మూడు తారలం
జలరుహమిత్రుఁ డుండ విలసన్మధువేళ విధుండు దానికిం
దలకొని మూడు నాలు నగు తారల నిల్వఁగ వాన లొప్పున
య్యలఁ దనరారుఁ బంటలత డేనవతారఁ జరింపఁ గలుగునే 15

గీ. ఎన్నఁ డేని భానుఁ డేపార రోహిణిఁ
గూడియుండ శశియుఁ గూడెనేని
నింగి నట్టు శిల నిర్మేఘమై యున్న
వానకాలందు తెలియు వశముగాదు. 16.

కం. తనరఁగ రోహిణి తోడను
దిననాథుఁడు హిమకరుండు తెల్లంబుగఁ గూ-
డిన దినమున గాలి వారిమ-
రినాథుల దిశలఁ గలుగ సస్యముల చలరించునే ? 17

గీ. మదనమథన! జ్యేష్ఠమాసంబులో గాలి
నిబుంతి వీఁడఁ బుట్టి నెగడెనేని
వారుణమున మొగిలు వాసవాంబుధమున
గలిగెనేని వఱపు గలుగు వీఁడ. 18

గీ. అరుఁగ దారుద్ర కేగంగ నమరగురుఁడు
పేర్చి జలరాసులందు సంప్రీతి నిల్వ
నొంతె చంద్రుండు మూలందు నుండ వాన-
లవని నెంతయుఁ బెంపారు ననిరి మునులు. 19

సీ. ఏపారు మఖ తార తేనింటి నడుమున
నాలుగు నాళ్ల శ్రీనగనివాస!

ఉత్తరం బాదిగా నాగి జంతుపృష్ఠర
విసుతాంబువునవరజాల్ వీధు లనఁగ
గొమరారు జ్యేష్ఠమాసము శుద్ధ సప్తమి
నబ్జారి యుదయంపు పుష్కరాంబుమార్గ-
ములఁ జన్న సస్యసంపూర్ణమై మేదిని
యనురాగమునఁ బొందు నవనిధూళి

గీ. వేధ గూడిచన్న వెన్నెల్ల! యరవ్నొటి
పంట నమ్మి కాల్చు పాఁడిచల్లు
నతఁడు పెల్లుగాఁగ నాప్తులఁదలపోయు
వలయు ననిరి మునులు వసుధలోన. 20.

॥ కవిరాజ విరాజితము॥

చెలువుగ నంద్యానురాధకు జ్యేష్ఠకుఁ
జిత్రకుఁ జంద్రుఁడు చెంగటిరైతై
పెలుచ నిదాఘము నందొలి మాసము
ప్రేపున దాపలయై చనఁగాఁ
గలుగవు వానలు ధారుణిపై మని.
గ్రుచ్చెఱి నట్లు పురాణములు నా-
కులమని చెప్పిరి లోకహితంబని
నోరింతు శ్రీగిరినాథ! శివా! 21

సీ. మానుగా నా జ్యేష్ఠమాసంబున . . . .
యుడుపతి యనూరాధ యుగము నొందె
మానైన శాకారి మధ్యంబులో నొందె
చనఁజొచ్చి పెరలిన జలదరాశి

వాటిల్ల గర్భసంపద సొంపు లెల్లను
చెంపారనేరక పెలుచగాను
అవ్వల వానకాలములోన వానలు
లేవని వరమునిదేవుఁడైన

గీ. గర్గుఁడానతిచ్చెఁ గైలాసమందిరా!
పార్వతీశ! భూటపార్వతీశ!
భక్తవ్యాన్నివేశ! భవనాశ! పరమేశ!
చిన్మయప్రకాశ! శ్రీగిరీశ! 22

గీ. అరయ జ్యేష్ఠశుద్ధ యష్టమిగడింతులు
వానఁదాగినట్లు వసుధయెల్ల
నెఱుంగ నింటఁదాగు నిర్మలవాక్యంబు
అవనియెల్ల పండు ననిరి మునులు 23.

సీ. మహినెంత మగుజ్యేష్ఠమాసంబు పెంపున
బారసి మొదలుగాఁ బరఁగు నాల్గు
వాసరంబుల కాఱుమాసంబులకు నాల
ధారణదినములై తనరు నందు
నభ్రంబు నిర్మేఘమై యుత్తరంబునఁ
దూర్పున నుదయించి తొంగలించి
మును గాలి యద్దినంబుల వీచు నానెలఁ
గురియు వానలు సస్యకోటి యలర

గీ. తివుట వారుణంబు దినములోఁ జనికిన
మొనసి శ్రావణంబు మొదలుగాఁగ
నమరు నెలలలోన నవ్యాసరము ప్రేలు
నెలలు వరుస ననిరి నీలకంఠ! 24

గీ. తనరు జ్యేష్ఠమాసమునఁ జిత్రంతయాదిగా
మూడు తారలందుఁ బొందు గాఁగ
నింగి శ్రీగిరీశ! నిర్మేఘమై యున్న
శ్రావణమున వృష్టి సంభవించు. 25

వ. ఇది జ్యేష్ఠమాస లక్షణంబు. ఇంక ద్రోణప్రకా-
రం బెట్టిదనిన. 26.

గీ. చెలఁగి తొలుత వాన జ్యేష్ఠమాసంబున
మఱల నుభయపక్ష వాసరములఁ
గురియు నట్టి తార కామరాశు ద్రోణంబు
నేరుపఱతు లోకహితము జెరి. 27

గీ. ధరణి లోకనాథ తారలే నింటను
శ్రీగిరీశ! తొలుత వాన కురియు
నవనిఁ గాఱులోన నాకేశి ద్రోణంబు
లంబుధంబు నిచ్చు ననిరి మునులు 28

కం. తనరంగను సాష్టాఢం
బున శ్రావణమందు నమరుఁ బూర్వాభాద్రం
బునఁ దొలివానలు కురిసిన
ఘనపటలము ద్రోణసప్తకం బనిరి మహిన 29

కం. నెలకొని హర! చిత్ర మఘా
నిలపుష్యగ తారలందు నెలకొంచుఁగఁ దొలివా-
నలు కురిసిన ఘనపటలం
బులు ధర పదుమూడు ద్రోణములు నిలసఁగునే. 30.

కం. ఉత్తర కర పుష్యంబులు
చిత్రను హర! దేవచూడ! చెలువగు పుబ్బన

స్వాత్యంతము వాన కురిసిన
సుత్రమ ద్రోణైకవింశ మెసఁగు ఘనసంబుల్. 31

కం. వసు బుతు వసు గిరి సంఖ్యల
నెసఁగిన ద్రోణముల నిచ్చు నెఱుఁగుడు తదజ్ఞుల్
వసు వరుణేందు విశాఖల
వసుమతిపై నెఱయఁ దొలుత వానలు కురియునే. 32

గీ. అవని లోన వెలయు నమరారు మూలాంత్య
భద్రలందు నెఱయు పౌష్ణ బుక్షఁ
దొలుత వాన కురియు ద్రోణంబు లనదశ
శంభునేత్ర వార్ధి సంఖ్య లంత్య. 33.

వ ఇది ద్రోణప్రకారంబు. ఇంక ద్రోణమాసం
బెట్టిదనిన. 34

కం. కొలువంగ నలుబది మూడగు
...ళములు మఘ వృత్తమైన కుంభము దైవ-
జ్ఞులు బయల నిలిపి వశం
బులబున నలుగడలమైన విను ద్రోణ ముసునే. 35

వ. ఇది ద్రోణప్రమాణంబు. ఇంకఁ జంద్రయోగం-
బెట్టిదనిన 36.

గీ. అమరగురుని తోడ నబ్జారి జ్యేష్ఠమా-
సమున నాక తారకమునఁ గూడి
యుండ వాన కురియు నుర్వికి నాఁడేడు
పార్వతీశ! యీతి భయము లేదు. 37

కం. దానవగురుఁడును శశియును
మూనుగ నాకతారనుండు మహిఁ దారంబె

వానలు గురిసిన సస్యవి-
నాశనములకు వచ్చు తేదు ధారుణిలోనన. 38

కం. అంగారకుండు శశియును
సంగతి లేకున్న తార చటులాభ్రమునన్
దాఁగి తొలివాన గురిసిన
నంగారమయంబు సేయు నవ్వాహిం జెల్లన్. 39

గీ. బుధుఁడు చందురుండుఁ బొలుపార నాకతారఁ
గూడియుండ వాన గురిసెనేని.
విదపఁ గాఱులోనఁ జెనుగాలి గలదని
తెలియవలయు శాస్త్రదృష్టిఁ జేసి. 40

కం. శని చంద్రు లేక తారను
జనుచుండఁగ వాన గురియ సజ్జనపదములే
వెనుపు పరరాష్ట్ర భయము మున
నెనలుంబడు వ్యాధిపీడ నెఱుంగు నగలుగునే. 41

వ. ఇది చంద్రయోగంబు. ఇంక ఫలపరీక్ష యెట్టి దనిన 42

కం. తనరఁ దొలివాన గురియఁగ
దినానాథుం డున్న యంశ తెల్లంబుగనే
విన క్రమమునుఁ బట్టి యెప్పుడు
జనవందిత బుధులు దీని జరియింతురుఁ దగనే ? 43

కం. రవి యొప్పు చంద్ర ఫణి ~~భూవి~~ . . .
భువి తనలుం గొంత్రు దనవు బుధుఁ గొనిరిలభా ?
గ్రహుఁ గొల్లు రసము మధురము
దివిజేట్పుఁడు రవిసుతుండు తిక్తము తెలియునే 44

సీ. తొలివాన తోయంబు తొగ్గైన యొండలు
పొద్దనంయుగునేని కొఱ్ఱచేలు
తిక్తంబులైయున్నఁ బ్రత్తియు నువ్వులు
మధురంబు లగునేని మద్దిగఱలు
నిఱులుంగఁ జప్పని కైన జొన్నలు
చెలువైన గోధుమచేలు పండు
కనకైన చేమలు గాడెల గంటెలు
నారికేలును నాలపెంపు

గీ. పుల్లనయ్యెనేనిఁ బొల్లలు తఱచగు
నుప్పనైనఁ బంటచెప్పఁ జూపఁ
గలుగదంత్రు మునులు కల్యాణమయగాత్ర!
చిన్మయప్రకాశ! శ్రీగిరీశ! 45

కం. రేవతి నశ్విని భరణిని
భావింపఁగ నగ్నితార పటుతరమేఘ
సారవము గలిగినఁ గాటుక
గ్రోవులగతి నుండు సస్యకోట్లుం దఱుచై 46.

గీ. కుసుమపుష్ప ప్రత్తి కొలదుల యధికంబు
నల్వ వెల్లి పంట పండు పండ్లు ?
పొల్లగలుగు నవిరి భువి నాదమును తెల్ల
చిన్మయప్రకాశ! శ్రీగిరీశ! 47

వ. ఇది జ్యేష్ఠమాస లక్షణంబు. ఇంక ఆషాఢమాస
లక్షణం బెట్టిదనిన 48

కం. పొలుపుగ నాషాఢంబునఁ
దొలిపాడ్యమి ~~...~~ మృగశిరంబు తోఁ గూడ ఘనా-

వల యాకసంబు వచ్చిన
వెలయును ధరఁ బూర్వసస్య వితతులు దర్శనై. 49

గీ. అమరగురుఁడు చెప్ప నాషాఢమాసాన
పేవు ఫాల్గునమందుఁ జెల్లెరిగి
యు స్త్రవణాన మంపుడు నక్షత్రంబు పడమటఁ
బన్నెనేని భువిని బాయు కఱవు. 50

కం. అంతా తాలనవమికిఁ గడుఁ
బాయక యుండు గ్రహములన్ నలువదింటెనింటనే ?
ధీయుత శశి నిలువఁగన
త్వాయుత వర్షంబు గురియు నది గర్భ మగునే. 51

గీ. ఆవటి దశయందు నవరేంద్ర వాయువ్య
దిశలఁ బట్టి వాన తివిరి కురియుఁ
దఱయు నేలఁబడిన ధాన్య బీజంబుల
పండు గానియుండుఁ బాలు గావు 52

మానిని. తెల్లము నాలవ మాసము నందాల తేరసి వానలు దీర్ఘములై
వెల్లగఁ జల్లఁగఁ బొంగిన నేలలఁ బెంపుగ సస్య వితానము తో
ఛిల్లఁగ నావల పున్నమ యందునఁ జెర్వి విభాకర రశ్ములతో రా
రా జిల్లన వృష్టియుఁ జేయును నావల సిద్ధము శ్రీగిరినాథ శివా! 53

గీ. వాయు వశమువైన వరమేఘనికరంబు
గూడి వచ్చి వాన గురియుచుండును
విచ్చి పోవుచుండును వివిధంపు మేఘంబులఁ
జేయుచుండును ధరణి శ్రీగిరీశ! 54

వ. అట్లు గుటం జేసి వాయుప్రకారం బెఱింగించెద. 55

కం. అరుదుగ నాషాఢము పౌ
ర్ణమిఁ బగటి జాములను సనాథుల దలపం
క్రమమున శ్రావణ మాదిగఁ
నామరాశిన నాల్గు నెలలఁ గుసుమాస్త్రహరా! 56.

కం. ఏజామంబున వాయువు
నాఁ జంపై విసరుచుండె నుడుగక ధరపై
నా జామం జేతెడు నెల
రాజిత మగు వృష్టి చేయు రాకేందుధరా! 57

వ. అదియు కారణంబుగా దైవజ్ఞుండు వాయుప్రకారం బెఱుంగఁజాలు. 58

కం. నలుపదము ముదుక నాలును
చెలువారన చేల నాల్గు చేతుల నిడువున
సరి జానల వెడల్పునై
యలవడఁగా నెంచ్చఁ బంచి యందము గాఁగన్. 59

వ. ఆ పతాకంబు నిర్మించి యెత్తైన నాల్గు మాస్తంబుల నిడుపు
గలిగి నిర్వక్రంబైన దండంబునం గట్టించి యాషాఢ పౌర్ణమి
ప్రభాత సమయంబున ధ్వజం బెత్తించి చూచుచున్నట్టి యెడ. 60.

సీ. పడగ తూర్పున కేగఁ బంటలు ఘనమగు
పడమటి కరిగిన దఱవు గలుగు
జమునిమీఁద క్షామ సస్యరు మీఁదఁ దూలిన
ఘనవర్షములు చాలు గాలి పోవు
పడమట పైవాల బహువృష్టి గావించు
నిటుపై నారగిన నష్టి ఫలము
నరవాహనుని మీఁద నడిచిన ఫలవృష్టి
మదనాంతకుని మీఁద మధ్య ఫలము

ఆ. మారుతాంకి తాంకి మసలుచు దిశలెల్ల
కలయంగ దిరిగెనేని కాడు లోన
వానలేక యెండె పైరులచే నాడె
సస్యవితతి పొలయంగ జంద్రవదనా! 61

కం. పదగ ప్రదక్షిణావృత్తిని
నుడిసిన నక్షత్రిలోన సులభమయితే పం
పదరు సుఖంబులు పంటలు
విడువక యరుదు మగుడినేని విపరీతించునే 62

ఆ. ఉదయసువేళయందు నుదయించు గాడ్పులు
పూర్ణఫలము జేయంగ బుడమిలోన
నవని రెండు వేళలందును మధ్యాహ్నల్లు
ఫలము లంత్రు మానులు ఫాలనేత్ర! 63.

ఆ. పొలపు మిగులంగ గూడి పుష్యమ పోయిన
పాడ్యములను చవితి పంచమలను
షష్ఠి నాడు వాన చల్లెడు నాందెడు
తలపు గడవ పండు ధరణినాథ! 64

కం. వనచారి మిధానయుతుడై
చనగా నాషాఢ కృష్ణ సప్తమి యందునే
ఘనతర మగు పరివేషము
గనుగొన నగునేని వాన గలుగుట యరుదే! 65

కం. చపలత నాషాఢంబున
నపరాష్టమి గాలి గలిగి యాషాఢ నవమినే
కపటంబు లేక మెఱిసిన
నపరిమితం బంత్రు వాన దరువ్వామి డెల్లనే 66

కం. ప్రచురత నాషాఢంబున
నసితంబగు దశమి యందు నటరోహిణికిన్
వశుడై తన్మధ్యంబున
విశదస్థితి నిలువ సస్యవితతులు ప్రోచున్. 67

ఆ. తిథులు దానివిడంద తెరసి మేఘంబులు
పన్నెనేని దిశలం బన్నిగాంగ
మసురు గురిసెనేని ముదముతో నాంచెలి
పంట నమ్మి యరవు పసిండి కానుండు. 68

వ. ఇంక రోహిణి యెఱుంగం జెప్పెదన. 69

ఆ. ఎన్నండేని భానుండు పార రోహిణిం
గూడి యుండ శశియుంగ గూడెనేని
నింగి నాంటి మొాపు నిశ్శేఘమై యున్న
వానకాలంది తెలియు వశము గాదు. 70

కం. తనరంగ రోహిణి తోడను
దిననాథుడు హిమకరుండు తెల్లంబుగం గూ-
డిన దినము గాలి మారి మార
ఘనదుల దెసం బుట్టి సస్యతతి నలరించునే. 71

చం. కనుగొన భానుబింబమున కారి తెఱంగునం గోకిలంబునే
ల్పు నదమితల యెుట్టి గతిం బొంపెసలారంగ రెండు లాంఛనం
బనం దగు రోహిణిం గదిసి శైత్యమరీచియు నుష్ణరోచియున్
దనరంగం గూడి యుండిననుం ధారుణి మృత్యుభయాకులంబగునే 72

వ. ఇది రోహిణీలక్షణం బింక శ్రావణం బెఱ్చెదన. 73.

గద్య:- ఇది సకలజనసుస్తుత్య [illegible] ప్రణీతం
బైన సస్యానందంబునందు ద్వితీయాధికారము.

మత్తకోకిల. శీతభానుఁడు శ్రావణంబునఁ జిత్తఁ గూడి చరింపన
త్యాంతతంబగు దానిఁ రూపము లన్నిటం గరమొప్పఁగా
ధాతువర్గము దాఁచెనేని యుదాత్త వృష్టియుఁ జేయు వి
ఖ్యాతమై విలసిల్లు మైత్రభ మందిరేతర నీటి తారలన 1

గీ. ఇట్లు స్వాతియందు నీది దాఁచు ధాతువు
సమర పూర్వభద్ర యాదిగాఁగ
తారలేని మింటఁ దారమై వానలు
కురియునంద్రు మునులు ధరణి లోన. 2

కం. శ్రావణ విశాఖ నేనియిది
జోమంబులనైన ధాతు సముదయ మటు గో-
లవర! శాద్రం బొదిగ
భావింపఁగ నేని మింట బహు వృష్టియగున్. 3

కం. వెలయుఁగ నెక్కియు విరిఁదరి
నెలలం జంద్రాది యోగ నికరం బాత్మం
దెలిసి మఱి వాన చెప్పఁగఁ
బలుమాటలు ప్రేలి పోన్న పడనిరతుఁ డగునే 4

గీ. తనరు మునికోల నెలరెండు దశములందు
నభ్ర మభ్రతలంబున నాశ్రయించి
మించె నేనియు వాన గాయించి యరువ
వఱపు లేదని మునివరు ల్పనుధ ననిరి. 5

కం. శ్రావణ కృష్ణ చతుర్థిన్-
నావశి దిదిఁ జేర్చ్చి భూమి నవిరళ ధారల్
గాయింప మహా సస్య
శ్రీ విభవము లానవరు ననిరి సిద్ధాంతవిదుల్. 6

కం. సరి దివసంబుల ధాతువు
లరయంగఁ దివిఁ బన్నెనేని యరుట సప్తములన్
బరివేష్టించిన శ్రావణఁ
బరగిన గర్భంబు నవల బహువృష్టి యగున్. 7

గీ. మొనసి కాఱుమొగిలు మునుకోల యమవసఁ
జూడమి వాన దాఁచు భరావములందు
సస్యవితతు లెల్ల సంపూర్ణ ఫలముల
నతిశయిల్లు దేవతాప్రసన్న! 8

వ. ఇది శ్రావణ గర్భంబు. ఇంక భాద్రపద మాస లక్షణం-
బెట్టిదనిన. 9

సీ. భాసురంబుగ భాద్రపదమాసమున శుద్ధ
ప్రతిపద మొదలుగాఁ బరగి యరువ
దాంయుదైవతమైన వరతార తుదగాఁగ
మసురుచు గాలియు మొనసె నేని
నటుగాక తక్కిన యుత్తరా మొదలుగా
ధాతువు లటు మయాడు తారలందు
తోరంబులగునేని ధారుణిఁ గడువాన
యధికంబు లగు నని రార్య జనులు

గీ. దాని పౌర్ణమాసి దనరారు మేఘంబు-
లతుల గర్జనంబు లగ్గలించి
విచ్చిపోయెనేని వెంట్రుల ఇరావేట
కాఱు పిదప వాన గలుగ దండ్రు. 10

"కవిరాజవిరాజితము."

అనంతము భాద్రపదంబునఁ బున్నమంతాదిగ-
నావలఁ జేఁకటిలో,
గనుగొనఁగా... వర్షంబున పెంతుదనా.
గాఁగల రిక్కల ధారణాలం
దానరిన భాను సుధాకరు రిక్కల
నొందిన యుద్ధి వనంబులనునే
ఘనఘటలంబుల వానలు చేసిన
కార్తికమాసము ధాన్యము గునే. 11

వ. ఇది భాద్రపదం బంక నాశ్వయుజమాసం బెట్టిదనిన. 12

సీ. అల తారకాధీశుఁ డాశ్వయుజంబున శుద్ధ
వాసరంబుల లోన వాంతుతార
యాదిగా నాల్గింట ననురక్తి నిలువఁగ
వరవృష్టి యెుండేను వాంతువొందె
గలిగినఁ గడు వాన గలుగు సస్యములకుఁ
గృష్ణ త్రయోదశిఁ గాంతి హస్త
తారకం బాదిగా దట్టమై యేనింట
గాయంతు వానంతుఁ గలిగెనేని

గీ. సకల సస్యవితతి సంపూర్ణమై పండు
ననుచుఁ దెలియఁ జెప్పి రార్యజనులు
శ్రీనగేశధామ! చిద్వ్యోమపదస్థామ
భక్తవనజమిత్ర! ఫాలనేత్ర! 13.

కం. హరిదశ్వుఁడు కడతారకు
గురుగతిఁ జనుచోట వాన కురియకయున్నన్
గురుతరవృష్టిం జేయును
బారిఁబారి జను తెల్లఁ బొగడ భుజగాభరణా! 14

గీ. మానుగాఁగ రాహు మహేంద్రవారుణ
మండలములఁ జేరి చండఘృణితి
భానుబింబయుగళిఁ బట్టిన పదివేను
వాసరములు వఱపు వసుధలోన 15

కం. ఆతత ఘనాకంపోలా
పాత నిశాజాత శక్రపటు కోదండ
ద్యోతిత ధూమ ధ్వజములు
భూతలమున నీతిదోషముల నానరించునే. 16.

గీ. చిలుక వెలుక మిడుత చెడువాన కడువాన
వైరినృపతు లెత్తి వచ్చుటయును
ననఁగఁ బఱఁగుచున్న యారున సితమై..
ధాన్యహాని చేయును ధాత్రిలోన. 17

వ. ఇది ప్రమాణ్యాతదోషలక్షణము. 18

గీ. పర్వతిథులయందుఁ బక్షాంతరములందు
నయిన వాసరముల నరుఁడరుగ
రాశిసంధులందు ప్రమాచరవర్షంబు
గురియును నంద్రు మునులు ధరణిలోన. 19

గీ. పొట్టఁ గప్పలఱవ మృగకోటి నీటిలో
నిలువఁ జిఱుత మిగాను చెలఁగి దాటు

నందజములు దూరి నొంతొంటు దారలఁగ
వాన గురింతు సస్యవర్గములర. 20

కం. నెట్టన భరానాగంబులు
మెట్టున దారుగాడి నేని మిన్నక దుప్పులతే
పుట్టలు మిడ్డులు నెక్కిన
దట్టంబుగ వాన గురింతు సస్యములలరనే 21

కం. హరిదశ్వుని యురు గెలఁకుల
బలువడిఁ బ్రతిసూర్యు లయినఁ బతమాట విలస
త్సరథను ఖండము తోచినఁ
బారిఁబారి మటి గాడింతు మంద హారిగా నకున్నే! 22

కం. తిరముగఁ దూర్పునఁ బడమట
శరధనువులు దాచెనేని సురధను వరంరునే
శరదభ్రంబుల రుచి పు-
ష్కర రుచి గనుపట్టెనేని ఘనవృష్టి యగునే. 23.

కం. భాసుం డాడుపఁగఁ గ్రుంగఁగ
మాసుగ మేఘములు గప్పి మందద్యుతులనే
బూని తటిల్లత మెఱసిన
వానలు గలవనెడి వెఱ్ఱివాఁడుం గలఁడే! 24

సీ. ఊరకుకఱ తెల్ల నారి సంధ్యలందును
గాడి కొంత పొద్దు కూసె నేని
గ్రామమునకు ఫలము గావించుఁ గాదేని
వాన గురింతు చేలవాడు దిర. 25

సీ. దర్పించి యటుదారి పొంతమున గోవర్గముల్
చెలఁగుచు గవి నీకిఁ జెలఁగె నేని
నతి సంభ్రమముతోడ నవనిఁ బ్రావులు గట్టి
మొనసి చీమలు గ్రుడ్లు మోసె నేని
దికుల లన్నింటు నింతఁ దిపుటమై నడు నింగి
విద్యుల్లతలచేత వెలఁగెనేని
తూర్పున నుదయించి తోరంపు గాడ్పులు
వేమారు ధర మోపు విసరెనేని

గీ. గగనమండలంబు కమ్మెంపు నానేత్ర
రుచులఁ గప్పెనేని రూఢిగాఁగ
వాన గురింతు సర్వవర శాస్త్ర నిపుణులు
చిన్నంపు ప్రకాశ! శ్రీగిరీశ! 26.

వ. ఇది వర్షలక్షణంబు. ఇంక మేఘలక్షణం బెట్లనిన. 27

కం. గిరుల గతి తరుకదంబము
వరుసను గరి ఘటల మాడ్కిఁ బన్నిన ధారా
ధరములు సస్యవితానముఁ
బలువడి నలరింప కున్నె! బహువర్షములనే. 28

కం. గోపులకైవడి బహువిహ-
గావలి చందాన రాజహంసల తలనే
భావింపఁగ నౌకల గతి
భావజహర! మొగులు పన్న బహువృష్టి యగునే. 29

సీ. మకర పూర్ణకుంభ మత్స్య వరాహముల
మహిషములరీతి మహిత మేఘ-

నికర మభ్రవీధి నెలకొన్న ధర సస్య-
కోటి తనుపార వాన కురింతు కున్నె! 30.

సీ. చెన్నారు మేఘంబు చెఱువుల చందాన
కర మొప్పు నంబు జాకరము లట్లు
వాహినీ నికరంబు వఱువున క్రమపంక్తి
విధమున ఘన సౌధ వితతి రీతి.
మంస్థిత కల్లోలముల పోలిక ఖర్జూర
తరువులకైవడి ధరణి మీఁద
వృషభేంద్రముల రీతి వివిధ సైకతముల-
భాతి నాకసమునఁ బన్నెనేని

తే. భవాని సస్యరాశి పొందించు భోజన
కోటి తనుపార వాన కురింతు నంద్రు.
శ్రీనగేంద్రధామ! చిద్వ్యోమపదధామ!
భక్త వనజ మిత్ర! ఫాలనేత్ర! 31
"నిత్య మేఘము"

కం. అనంతము సాంఘాథంబగు
బున నుత్తర భద్రం బందుఁ బోలు పెన్న ధని-
ష్ఠను నింగి గిరుల విధమున
ఘన పటలము దాఁచెనేని ఘన వృష్టి యగునే 32

కం. జ్వలన యము రాక్షసాంశల
మెలకాని మొగులు దరుమము తారి మెఱసినయేనిన్
ఇల వానలు లేవని . ...
ఖిల దిశలందు బంధులునై ... గిరులు ముక్తులె ? 33

తే. గగన మండలంబు గప్పి మేఘంబు
పొలుపు మిగుల నెమలి పురుల భాతిఁ
బన్నెనేని నాఁడు బహు వృష్టి యగు నని
చెప్పి రార్యజనులు శ్రీగిరీశ! 34

కం. దానవ పిశాచ పన్నగ
వానర నికరముల పోల్కి వానర పంక్తుల
పూని నభంబునఁ బలుమరు
గానంబడెనేని వాన గలుగదు ధరణిన్ 35

తే. మొగుల సారమేయంబుల రీతి నెలఁగుల
భాతి బల్లులట్లు పన్నెనేని
వాన కురియదంద్రు వరశాస్త్రనిపుణులు
భక్త వనజ మిత్ర! ఫాలనేత్ర! 36.

కం. చను మొగులు దిశల నెల్లను
మును కాని చీకట్లు చేసి మెఱయుచు . . . మం
చును బాల చినుకు చుండిన
ఘనముగ నారేడు వఱపు గలుగు ధరిత్రిన్ 37.

తే. దూది దెంకి నట్లు తొలకరి శాల్మలి-
తూల వితతి యట్లు తోయదములు
తూలి చెదరి కూడి తునకలై పాఱిన
వాన నమ్మకుండు వద్దు జనులు! 38

వ. ఇది మేఘలక్షణంబు. ఇంకఁ బరివేషలక్షణం బెట్టిదనిన. 39

తే. పుబ్బంతరాదిగాఁగ పొలుపార మఱి మూఁడు
దగరు మారి శశాంక తారలందు

ఇంద్రచాపమైన యున చంద్రపరిధుల
విశదమైన నధిక వృష్టి చేయును. 40.

కం. ఇన చంద్రుల పరిధులలోఁ
గనుఁగొనఁగా శుక్రుఁడుండఁ గడు దుర్మతులై
యుండని సేయుదురు రవనేంద్రుల
నని సెప్పిరి మునిజనంబు తారాధరణా! 41

కం. ఇన శశి పరివేషంబుల
గనుఁగొనఁగా నెఱ్ఱనైనఁ గవి భూతనయుండే
శని గాడి యుండు నిలిచిన
జనపదములు చిన్నవోవుఁ జంద్రాభరణా! 42

కం. వాసరపతి జన్మంబున
భానుఁడు క్రమయుక్తుఁడగుచుఁ బరివేషములో
గానంబడినను ధర నా
మానవపతికెల్ల గలుగు మానవము బ్రదుకునే. 43.

కం. ఇన శశి బింబము లెంతయుఁ
దనరారిన రుచుల మాని దర్పణము వలెనే
విను తెల్లని పరిధులలోఁ
గనుపట్టినఁ బలచు సంద్రు గౌరీనాథా! 44

కం. భరణియు మొదలగు నెన్నఁగ
వర తారల తొమ్మిదేసి వరమేరువు ను
త్తరమున మధ్యంబునఁ గి-
న్నరవందితా! దాని దక్షిణంబునఁ దిరుగునే. 45

కం. గానకొని బంధునకు మండేటుఁ
గనుఁగొన శుక్రుండు నడువఁగా వఱపగు స-
న్మునివందిత శుక్రునకున
ముసను బుధుఁ డుదయించ సస్యములఁ దగఁ బ్రోచునే 46.

ఆ. పొలుపు మిగుల మంయు భుజగార్య తారల
నొందె చిత్తనైన నుదంయుమైన
గ్రహము లెవ్వరైనఁ గలసిన రాజులఁ
జెఱుతుకొండె! వానఁ జెఱచుకొండె! 47

సీ. పొలుపార శ్రావణంబునఁ గార్తికంబున
మార్గశిరంబున మాఘమునను
జ్యేష్ఠమాసంబునఁ జెలువొందఁగాఁ బుష్య
మొదిఁ గ్రుంకె నేనియుఁ బొడిచె నేని
నీ పర్వములయందు దిన శశి భానుల
మించి రాహువు కబళించె నేని
గలగదు వర్షంబు గ్రహరాజు కుత్తరం
బున శుక్రుఁ డుదయింప పండఁ సస్యమెల్ల?

ఆ. పండు సస్యమెల్ల పృథివీశ్వరులలోనఁ
బోరు గల్గ ననిరి మునులు బుధులు
నిగమ నగమ్య గేంద్ర! నిర్మల గుణ సాంద్ర
భక్త వనజ మిత్ర! ఫాలనేత్ర! 48

ఆ. భరణి యాదిగాఁగఁ బరువడి నాలుగు
తారకములయందు దనుజగురుఁడు
పొడమఁ గ్రుంకఁ బశుల పొడిమి చెడుఁగాని
నెఱయుఁ బండు ధాన్య నికర మెల్ల. 49

కం. తడింతక నార్ద్రం బాదిగఁ
గడుకాని యతగా నాల్గు తారకములను శుక్రుం
డెడ తెత్తినఁ గ్రుంకిన నటు
జడింతుగు జనులకును సస్యము దంతు మలరనే? 50

కం. కనుగొన మఖ పంచకమున
నొనరంగా భృగుసుతుండు నొడతెత్తినఁ గ్రుం
కినఁ బసులకు భూజనులకు
జనపతులకుఁ గీడు పుట్టుఁ జంద్రాభరణా! 51

కం. స్వాతిత్రయమున శుక్రుఁడు
ఖ్యాతిగ నుదయింపఁ గ్రుంకఁ బడెనేనిందున
త్యాతత వర్షము భూత్ర-
ఖ్యాతంబుగఁ గురియువలంతు గౌరీనాథా! 52

కం. ఆరయఁగ జ్యేష్ఠము మొదలుగఁ
దరమగు తారకలయందు దనుజేశుఁడు పెం
పరయఁగఁ బొడిచినఁ గ్రుంకిన
దుర్భరములై వాన పోవు దుర్భిక్షమగునే 53

కం. విసుగఁ ధనిష్ఠంతు మొదలుగ
నసదృశమగు తారకంబులాఱిట లోనవే
ఆసురేజ్య పొటు పొటునను
వసుధేశులఁ జెఱచు సస్యవర్గముఁ బ్రోచునే 54

కం. రవి యుత్తరమునఁ బొడిచినఁ
గవి దక్షిణ వీథి నడవఁగా వానలు లే
వనిరిగతి వదల నడచిన
నవనికి వర్షంబు నెంతు నర్ఘము నెంతునే 55

సీ. కామరాఱు మఖ పంచకమునఁ దూర్పున శుక్రుఁ
డరుగఁగ నవనికి నరుగు వృష్టి
చేటును నేనింటఁ జెఱచు వానలు లేక
నెటీఁ బశ్చిమంబున నిలచెనేని
నటు గాక స్వాతిత్రయంబున నాతఁడు
దీప్తుఁడై యాశలందు దికులలందుఁ
బరువడి విపరీత ఫలమిచ్చు వక్రుఁడై
మేలు చేయఁడు కీడు మిగులఁ జేయుఁ

గీ. బరుల చేత నాటు పడెనేని నెద్దియుఁ
జేయలేఁడు దిన చిత్రవృత్తిఁ
దెలియు వలయు దీని భుజనాయన సక్త
భక్తవనజమిత్ర! ఫాలనేత్ర! 56

తరల॥ భరణింతరాదిగ రెండు తారల ఫల్గుని స్వాంతమంబులనే
మారి విశాఖల చైత్ర భంబున నాదిమంబగు . . . వి
స్ఫురిత వాంతము సురేజ్య తారల శుక్రుఁ డుండి చరింపఁగా
ధరణి వానలు దొంగు శ్రీగిరిధామ! సోమకళాధరా! 57

గీ. మూల జ్యేష్ఠ చిత్ర ముదమున రామారి
నమరు వైశ్వదైవికముల మాస్త
తార కదితింతుయందు దనుజేశుఁ డుండఁగా
వానలేల కురియు! వసుధలోన 58

గీ. రాజవతారి! యుత్తరాషాఢ నుండినఁ
జైత్రభమున నుండి వరఁగ భృగుఁడు
వక్రుఁడగుచుఁ గ్రుంక వానలు లేకుండు
పోరు సేయు రాజపుత్రులకును. 59

గీ. వృషభ సింహ మిథున వృశ్చిక ధనువుల
భానుపుత్రుఁడేని భౌముఁడేని
వక్రగతులఁ జన్న వరసస్యకోటులు
పార్వతీశ! యెండి పాలువడవె! 60

కం. దనుజేంద్రుఁ డున్న రాశికి
నినతనయుఁడు నాలింట నేడిట చంద్రుం
బున నున్న హాని గూరింతురు
దినభావముల నాన నాకఁడిడ చారకున్నని 61

గీ. శని పిదపఁ గుజుఁడు నడవఁగ
శనియంతయు వక్రించెనేని జలధరపంక్తుల్
గనుపట్టవు గగనంబున
మనసిజహర! ధరణి యెండ్ల మహాసవము పఱచునే. 62

కం. శనియంతయు నంగారకుఁడును
మును శుక్రుఁడు చనిన మార్గమున నడచినచో
దినినెల్లా బొల్లు జలమంతయు
మనసంతయు గాఁ జెందును మేఘమండలి దలపై. 63.

ఉ. భానుసుతుండు వక్రగతిఁ బొరిన భానుని తాఁకఁ గాఁడినన్
బాని రక్షణాళి కీటములఁ బొల్పుగ మూఁకవపాలు నిల్చనన్
జానుగ శ్రీగిరీంద్ర వృషభ కుటుంబుల మధ్యభాగలన్
గానఁగనైన నన్నములు గానక వేగుదు రుర్వి మానవుల్. 64

తోటకము. సురమంత్రియుఁ జంద్రశుక్రులు స్థిరుఁడైన యొక రాశిని తెల్లము శ్రీ
గిరివల్లభ! యుండిన కీడు మరి మహోదర త్రిష్ణ చేయునే.. ఉదకమునే ?

॥ వర్ష మంజరి ॥

ఏపఁగఁగ నైఋతి కే తగు చాటున
మసలిన శశి వెస మహానుగ సౌమ్యుల
దెసఁ గనుఁగానుడును ధీరఘు నంబున
వసుమతి నుడుగని వానలు చేంకును. 66.

వ. ఇది గ్రహచారం బింక బుధోదయం బెట్టిదనిన. 67

సీ. బుధుఁ డుత్తర త్రయంబునఁ బుష్యమున నెందు
నేపొరఁగాఁ బొడచూపెనేని
వారిధారలఁ దోగు వసుధాతలం బెల్లి
యుత్తర తారల నుదయించెనేని
నృపతులఁ బోరించు రాగ్నిగముల్గా వించు
ధారాధరంబుల దర్పమణఁచు
నటుగాక తక్కిన నల మహాతమము వీచుఁ
జెంపొరు లోకంబు కొంపదాంగు

గీ. ననుచుఁ దెలుపుఁ జెప్పి రాదిదైవజ్ఞాలు
నమ్మి సకల జనులు సన్నుతింప
శ్రీనగేంద్రధామ! చిద్వ్యోమపద సీమన్
భక్తవనజమిత్ర! ఫాలనేత్ర! 68

వ. ఇది బుధోదయం బింక గ్రహాంతరుద్ధం బెట్టిదనిన 69

కం. మందుని భౌముఁడు గెల్చిన
మంద మహాసతుల బుధుఁడు మర్దించినఁ జెం
పొందిన వానిం జేంతును
మందగతిం బర్వ మేఘమండలి దలపై. 70

సీ. పెంపారు నవ్యతాంశు బింబంబు దాకాగ్ని
 తాలంగక శోభమందు దనరి చనిన
ధరణీతలంబెల్ల తరుణంబు నేత్రుల నిట
 బుధుండు దనరిన వాన పొంగ కొంగ
సురమంత్రి దనరినఁ గరింపరాని ధవముల గ్రుంగు
 ఛ్యగు నందనుండు దనరి పొరెవెనేని
బహుళాగ్నకముల చేతఁ బాల్గీను జగమెల్ల
 మందుండు దనరిన మండలాధి-
తే. పతుల దర్ప మణంగు బహు భాగ్యమాయెల
 వాన గురింపనేని వారిదౌఘ
సముదయంబుఁ జెదరు సద్భక్తమందార
 చిత్పదాబ్జభృంగ! సిద్ధలింగ! 71
ఆ. బుధుండు భార్గవుండు పొలుపొంద నొకరాశిఁ
 గూడియుండ వాన గురింపనొండె
వారితోన నొకఁడు వక్రుండై శరనవ
 సంఖ్య నున్న వృష్టి సంభవించు. 72
కం. దివిజాసుర గురు లెదిరిన
భువి తనయుండు వారి గెల్వఁ బోరాటగు భా-
ర్గవుఁడు సురమంత్రి నోడించిన
భువి నెత్తుటఁ దడుగు దేవపూజిత చరణా! 73.
ఆ. అసమ సమరవిధి సంగారకుండును
 బుధుండు చంద్రుతోడఁ బోడిచి గెల్వ
నవనిఁ బోరు పుట్టి సమరె.......దంబు-
 వైరి నోడిచెనేని వాన గురింపు. 74

ఆ. గ్రహచతుర్థమైన గ్రహపంచకంబైన
నొకట రాశిఁ గూడియుండెనేని
నవనిఁ బోరు పుట్టు నటుగాన రాజుల
శ్రీగిరీశ! శాంతి సేయవలయు. 75
కం. గంగాహిమవన్మధ్యము
 గంగాధర! రేవ ఖండగమనుఁడు భూమి నా
 గంగావిద్యనగాంతర
 మంగళ బుధుఁ డేలు భూమి నని మునీంద్రులు. 76.
ఆ. వింధ్యశిఖరినుండి వేదసదా
కాలందిగాంగ దివిజగురుండు రాజు
మిగిలిన రేవ కొలది కృష్ణవేణ్యంత-
రముల భార్గవుండు రాజు మహేశ. 77
ఆ. అరయఁ గృష్ణవేణి లంకాదిగా నటులంక-
 దాక నుండి భూమి తనంతఁ దేలు
 వెనుక మూడు దేశముల నేలు రవి గురు-
 చంద్రు లద్రిజాధవ! చంద్రమహేశ. 78
కం. వైరంబున నొకటినొకఁ
బోరాటలఁ బోడిచి. చిన్నవాండ్రున గ్రహముల్
పోరాటలఁ గావింతురు
ధారుణిఁ దమ దేశములకుఁ దరుణేందుధరా 79
వ. ఇది గ్రహాంతయుద్ధం బింక వర్షప్రశ్నంబెల్లనిన! 80
సీ. వర్షంబు మరిఁ గురియ సుధేశ్వరుఁడు ప్రశ్న
 వేయుక చేసిన వేళ యందు ~~...~~ రసి

లగ్నంబు శోధించి లగ్నంబునకు రెంట
నైదింట నేడింట నెనిమిదింట
శుక్రుఁడుండిన భానుసంయుతుఁడుండె నేనియు
వక్రుఁడై నిలచిన వాన చెందు
నటుగాక జలాలగ్నమునకు సుస్థిరుండైన
చంద్రుఁ డాకర్కుఁడును సప్తమమున
గీ. నుండెనేని వృష్టి కొండలు గదలించు
ననుచుఁ జెప్పవలయు నాత్మఁ దెలియఁగ
సకలజనులు పొగడఁ జతురుఁడై సర్వజ్ఞ!
పరమ! శ్రీగిరీశ! వసుధలోన 81
కం. జలరాశి నుదయమందును
జలరాసులఁ జంద్రుఁ డున్న సౌమ్యులు వితత-
స్థలములు నిలచిన వర్షము
తలఁపులఁ దలంపంగఁ గురియుఁ దరుణేందుధరా! 82
తే. వెన్నపి శుభులు లగ్నమున జలరాసుల
నుండిరేని కేంద్రయుక్తులైన
నడింతు శుక్లపక్షమగునేని వానలు
సేంతు నవిరి వానలు శ్రీగిరీశ! 83
తే. విక్రమాంబులైన విక్రమాశీలులై
చంద్రదారి యుదియుఁ జనినెనేని
వానకాలమేని వానలు గలుగవు
నెండకాలమేని నెండ బాధ. 84

గీ. భూమిపుత్రుఁ డొప్ప సోమముండు నడచిన
నామవంబు భూమి నావహిల్లు
జారచోర భయంబు శిథిలంబు గాకుండ
జనులకెల్ల కఱవు చాలఁ గలదు. 85
గీ. రెండు మూఁడు గ్రహములుండఁగఁ బరివేష
మండలమునఁ జంద్రుఁ డుండెనేని
మండలాధిపతులు మడియుదు రేనియు
కొండలదర వాన గురియుచుండు. 86

గద్యము:-

ఇతి సకలజనస్తుత్య దోసంతామాత్య ప్రణీతంబైన
సస్యానందంబు నందుఁ జతుర్థాధికారము.

కం. శశి నగ దినకర శరవ-
త్సరములు భువిఁ బరఁగుచుండ సస్యానందం
బరుదుగ శ్రీగిరినాథున
కరుదుగ రచియించె దోసంతామాత్యుఁ డిలన్.

॥ నవమేఘు లక్షణము ॥

శా. శాకం నాగమహా నమాష్ట మధురేఖా వర్త సంవర్తకా
మల్లావర్తంబుజ ఖ్యావిదాస బలదాంకా పుష్కరద్రోణకా
కాలాభాసిబలోద నీలవరుణా మల్లాతివృష్టిప్రదా
వాంతు శ్రేణ్యఘనిరస్త మత్స్య? కురుతే భూమ సంధ్యా మేకార్ణవం. 1
కం. ధరనాగత వస్త్రపులా
పరమార్థం జెప్పఁగ వలయు భావకులకు వి
స్తరబుద్ధిఁ జెలంగుఁ గావున
నరనుత! దశార్ణశర లక్షణము రచియింతును, 2

కం. భంగురహితా! జ్యేష్ఠమాస-
త్రయ భాద్రపద త్రయంత్ర తృప్తి నిం?
ద్రింపు భాతి మార్గశీర్ష
త్రయం సింహాలోకనంబు తనమున బరగున్ 3.

కం. చిఱు చినుకు సుక్కు దుముకును
నురుమును సురధనువు మెఱుగుల సుస్నాంతు మెఱుపుల
సుఱకరువలి గాడ్పును మంచును
దెరలిన దశధాతులగును దినకరతేజా! ౪

కం. కాలగతంబున కెల్లను,
మూలము దశధాతువులను మెఱుగులం గలుగున్
కాలము ఏకరుగు వానలు
చాలంగా బండు సర్వ సస్యము తెల్లన్ 5

కం. జలబాష్పుఁడు ఘన మకరం
బుల నుండఁగ నింద్రచాపమును గాలి మెఱుం
గులు నురుములుఁ జెక్కై
గలుగ మేఘములకు గర్భంబులగున్ 6.

కం. పదుమూడగు భరణంబుల
ముదమున గర్భంబు మూల ముఖమున వర్షం
బది మృగశిర నపరార్ధము
మొదలుగ పదుమూడు భగణములు ధరఁ గురియున్. 7

కం. విను మార్గశిరము తొలివై
పున.. రభ్రవీథిఁ బుట్టఁగ వానల్
మును కడు గానుచును బండును
దనరఁగ మెఱుగులందు లేక తఱిన పడుచున్. 8

కం. చిఱుఁ జినుకుల మెఱుగు లభ్రంబు
పెఱపును నీహారమును ప్రవిహారణములునన్
ఉఱుములును మృగశిర పుష్యమ
నెఱయుఁగ వర్షములు గురియు నీధరయందున్. 9

కం. ధృతి మార్గశీర్ష బహుళ
ప్రతిపదనుం దాటు కుముద బాంధవుఘన సం-
పాతిగ మంతుకున్న వెల్లగు
గత భంగా! విను కురియంగ వనిఘనములు పడుచున్. 10

కం. శతముఖ వినుము తార
ప్రతి మార్గశీర్ష? బహుళ పాడ్యమియందున్
మతి నభము ఘనము సప్తిన
నతిశయముమున విలాది వేట నగు వర్షంబుల్. 11

కం. మహితగుణా! మార్గశిరమున
నామఖ నాశ్లేష పుబ్బ నార్ద్ర స్వాతిన్
సోమునిఁ దరుగంగఁ జినికినఁ
గోమల మగు మంచి వాన కానగాని కురియున్. 12

కం. అందుల నష్టమి నవమిని
చెంది శశాంకుండు మార్గశిరమునఁ జనఁగా
నందుఁడు గక మునుసైనన్
మందటి కాలమున వర్షముల మహిఁ గల్గన్. 13.

కం. మూల పదునాల్గు దినముల
కాలత్రింశుఁ దరుగ మెఱుపులు గాడ్పుల మంచున్
చాలా సలిగిన మందటి
కాలం బత్యంతమంబు కవిజనమిత్రా! ౧౪

కం. ఉమ్మెదు మంచును వెదపుడు
శ్రమ్మిన వెలుగు లక్షము గలుగఁ నగుమల పరచే
ధర్మముల ప్రతి సమానములు శ్రమా
కర్మలు గాఁ గలుగు దానకాభరణా! మహినే. 15

కం. విను దశరథాత్మజుండును
గనుఁగొనఁగాఁ గష్టసేని కరమారుదుగ నాఁ
డెనిమిది యొమ్మిది మంచాటను
ఘనమగు గర్భంబు నిలుపు కవిజనమిత్రా! 16.

కం. మును గురు బుధజనస్తుత్యుం
జనమునఁ గనుగొన్న తెలుఁ సకలజ్ఞానినే
జనవినుత! పుష్యలక్ష్మా
మును మను మతిఁ జెప్పెదను మహోన్నతి మెచ్చనే 17

కం. . . . .
పొలుపది దెస దొంగలు గప్పఁ బరివేష్ట మిదనే,
పెలపది దిశ మెలసిన విను
తాపుగ గర్భంబుని అవి రసాధి దొలచ్చునే 18

కం. దశమిని బాలసి సేరా-
దశఁ బుష్యమ ప్రొపు సందుఁ దప్పము ల ద్వా-
దశి దశమిని ఘనధాతువు
తెసఁగఁగఁ లగ్గగును వినోద నినసమతేజా! 19

కం. రవాత్తిగఁ బుష్యము పొంపున
పొర్ణిమియందును మొదటగాఁగఁ బరువడిఁ జనుమ
ంతన్వారి మంబులు దెంగులను
మహాత్మము తేకున్న లగ్గు మునిగణభద్రా! 20

కం. చెచ్చెరఁ జూడు వెంటుఁగులతో
పచ్చని మేఘంబు పన్ని పగలను శేంవమునే
. . . . స్పమ గురింటుఁగ
నచ్చుగ నాంతేము పండు నవిరి ధరిత్రిసే. 21

కం. అమరఁగ మరుసన్నిభ! విను
కామరుగ పలె మెండు దగానికొని పుష్యముపు-
స్యమ నాఁడు దగాచికొని ప-
చ్చిమలకలాగ్ వరాపు పెట్టి నేడు గానంగన్. 22

కం. విదితముగ బంకుల . . .
మందరంబును మంచు నీరు సునిచిన దానినే
మడిచూచి చూడఁగా నది
కదింతుఁగఁ జెక్కిన వానగలుగునే వినోదనే. 23

కం. అర్ధరాది మంచు నేటను
అర్ధంతమునం దాగింతున్న దానగు వానల
తీపద్దలను వినోద మంచును
నద్దాదింతుఁ దాగకున్న నమంతము వరుచునే 24

కం. మంచు మునివరాపు గురిసిన
ముంచు కొనన్నన పండు మును కథ ఫలముల్
మంచర్ధరాత్రిఁ గురియింతుఁగఁ
బంచాననశౌర్య! ప్రథమిఁ బంటలు పండునే 25

కం. ఇమ్మగ వేకువ గట్టను
శ్రమ్మి తుఫారంబు గురిసిన కడవానల గా-
కమ్మనను భూమి నపరప-
లమ్మధికము పండు భూమి లక్ష్మీకుశలా! 25

వ. ఇది దూదివల్లి గ్రహించే లక్షణాలు.

"సంవత్సర ఫలములు"

కం. భూనాథుల కతిజయము మగు
వానలు పొదకట్టి కురియు వసుమతి పండున్
ధేనువులు పిదుకు నధికము
శ్రీనిధి! ప్రభవాబ్దమందు సింహాద్రివరా! 26.

కం. జలధాన్య మతిశయంబగు
స్థలధాన్యము మధ్యమంబు ధరణీశులకున్
గల వృష్టి విభవమందునఁ
వైభవము శూద్రులకుఁ గల్గు సింహాద్రివరా! 27

కం. తెల్లని ధాన్యము పండును
బల్లిదమగు నాదివృష్టి ప్రబలును ధరణీ-
వల్లభులు సతులతో విల-
సిల్లుదు రాశుక్లమందు సింహాద్రివరా! 28

కం. సకలాత్మలకును శుభ మగుఁ
బ్రకటితముగ నాదివృష్టి భరియించుఁ దరుల
శుకపికుల కభివృద్ధి(రయు)ర
సికులకుఁ బ్రమోదూతమందు సింహాద్రివరా! 29

కం. చోరాగ్ని బాధఁ బంటలు
ధారుణిపైఁ బండుఁ బ్రజకు ధరణీశులకున్
నీరస మగు ప్రజోత్పత్తి ?
నారాభి నైనక వానలన్నియు పుత్రా!

కం. ప్రజలకు రాజులు . . . . .
భుజశక్తి విభవములనే చూరుదురు దమలో ?

ప్రజలకుఁ బంటలు పండును
విజయంబు జాంగీరసందు విప్రవిధేయా! 30

కం. అలజడి మధ్యము వర్షము
బలవంతముల్లు ధాన్యభయము .
సంభవము నీరసవస్తువు
చెలువుగ శ్రీముఖమున శుభము సింహాద్రివరా! 31

కం. భావ వయమున ధాతలందున
భూపాలురు లన్యోన్యమైన . . . .
గావింతురు పశుహానగు
భావనమున వృష్టి గురియుఁ బండితవర్యా! 32

కం. వానలు గురియును వేదిని
ధేనువులకుఁ బ్రజకు జయము తెలియును రతులన్
మానవులు పురుషు లందరును
భానునిభా! యీశ్వర(రందు)ము బహుధాన్యందున్. 33.

సీ. వసుధలోనఁ బ్రమాది సంవత్సరమున
రాజు లన్యోన్యవైరాన రాణతిల్లి
ప్రజలఁ జెరింతురతివృష్టిఁ బండు ధరణి
క్షామ మగుఁ బశ్చిమంబున జాడ్య మొదవు. 34

కం. వెలయుఁగ విక్రమ విషులను
స్థలజలధాన్యములు పండు ధరణీశులకున్
గలహములు మధ్యరాష్ట్రం
బలబడి దుర్భిక్ష మొదవు నతిరోగంబున్. 35

సీ. చిత్రభాను సుభిక్షంబుఁ జేయును గాగ-
ఖరనామము తేజెందు నల నల్పభయము దక్క
పరఁగ మధ్యమ వృష్టి స్వభానుమందుఁ
గటిప్ప దక్షిణాయమున రోగములను గలవు. 36.

కం. తారణా సంవత్సరమున
ధారుణిలోఁ బ్రబల రుఖంబు ధాన్యము పండున
పారక పార్థివరుందును
దారుణిక మధ్య వృష్టి నలబడి నొందున్. 37

కం. వ్యయము సంవత్సరమందును
నంబుదముగ ధాన్యాభివృద్ధి నాతుల రతులన్
బ్రియమందుదురు ఇల ననలము
భయము మధికము